నేడు శ్రీకాళహస్తిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 20వ తేదీన శ్రీకాళహస్తి పట్టణ కేంద్రంలో ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి నిర్వహించ బడుతుందని కలెక్టర్ కే వెంకట రమణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి మండలానికి చెందిన గ్రామాల ప్రజలు, శ్రీకాళహస్తి పట్టణంలోని వార్డుల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలు అందచేయవచ్చని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావలసి ఉంటుందని ఆదేశించారు.

చిన్న శేషునిపై మలయప్ప

ప్రశాంతంగా ముగిసిన సిఎం పర్యటన

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సిఎం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున శ్రీవారి పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి తిరుమలలోనే బస చేశారు. మంగళవారం ఉదయం మరోసారి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు ఇస్తికాఫల్ స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ముఖ్యమంత్రి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని, ముఖ్యమంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశేష వాహనానికి ముందు కుటుంబంతో భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుమల

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై ద్వారక కష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన సోమవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీ ఎవి.ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు ఆశీర్వదించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళంకారీ చిత్రపటాన్ని అందజేశారు.

శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ ప్రారంభం

తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద తిరుపతిలో రికార్డు సమయంలో నిర్మించిన శ్రీనివాససేతు ఫ్లైఓవర్‌ను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. తిరుపతి మామిడికాయల మండీ వద్ద జరిగిన శ్రీనివాస సేతు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ రూ.650.50 కోట్లతో 7 కిలోమీటర్ల మేర నిర్మించిన ఫ్లై ఓవర్ తిరుపతి ఆధ్యాత్మిక నగరానికి ఆభరణం లాంటిదన్నారు. ఇది ఇంజినీరింగ్ అద్భుతమని, దీని వల్ల ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయని, యాత్రికులు సులభంగా తిరుమలకు చేరుకోగలగుతారని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో 37.80 కోట్ల రూపాయలతో టీటీడీ నిర్మించిన రెండు హాస్టల్ బ్లాకులను వర్చువల్‌గా ప్రారంభించారు. హాస్టల్ బ్లాకుల్లో మొత్తం 181 గదులు ఉన్నాయి. ఇందులో 750 మంది విద్యార్థులు బస చేయవచ్చు.

టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ

టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ వడమాలపేట మండలం పాదిరేడు గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం 300 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించడం టీటీడీ చరిత్రలో ఒక మహత్తర ఘట్టమన్నారు. మొత్తం 6700 మంది టీటీడీ ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం రూ.313 కోట్ల వ్యయంతో 3,518 మందికి ఇంటిస్థల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, రూ.280 కోట్ల వ్యయంతో మిగిలిన ఉద్యోగులకూ 30 నుండి 45 రోజుల వ్యవధిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొంతమంది ఉద్యోగులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో గతంలో టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని, తిరిగి వారి కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని తెలిపారు. తండ్రీ కొడుకుల హయాంలో టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా తాను పని చేయడం తన అదష్టమన్నారు. టీటీడీ ఉద్యోగుల దశాబ్దాల కలను సాకారం చేసినందుకు ముఖ్యమంత్రివర్యులకు కతజ్ఞతలు తెలిపారు.

గంగమ్మను దర్శించుకున్న సిఎం

ప్రాచీన సంప్రదాయాన్ని పాటిస్తూ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. డెప్యూటీ సీఎం నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదిమూలం సురేష్, రోజా, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

రెండు రోజులు తిరుపతి, తిరుమలలో పలు కార్యక్రమాల్లో పాల్గొని మంగళవారం ఉదయం 9.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి సాదర వీడ్కోలు లభించింది

వినాయక నిమజ్జనం నేపథ్యంలో కమిషనర్ చెరువు పరిశీలన

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. కరకంబాడి మార్గంలోని వినాయక సాగర్ లో చేసిన నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశామన్నారు. విగ్రహాలను తీసుకు వచ్చే భక్తులు నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని అన్నారు. అందరూ గుంపులు గుంపులుగా రాకుండా ఒక క్రమ పద్ధతిలో విగ్రహాలను తీసుకు రావాలన్నారు. విగ్రహాలతో తీసుకు వచ్చిన ఆకులు, చెరుకు గడలు వంటివి నీళ్లలో వేయకుండా తమ సిబ్బందికి అందించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ విగ్రహాలు వేయరాదన్నారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఉంచామని వారికి విగ్రహాలు అందించాలని అన్నారు. తెప్పలమీద పరిమితికి మించి ఎక్కకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు..వినాయక సాగర్ వద్ద నిమజ్జనం సమయంలో చెరువు సమీపంలోకి చిన్న పిల్లలను పంపకుండా , మండప నిర్వాహకులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినాయక సాగర్లో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. ఓపెన్ జిమ్ ప్రాంతాన్ని పరిశీలించారు.. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్ ఉన్నారు.

నేటి నుండి మొబైల్ ఆధార్ క్యాంపులు :కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈ నెల సెప్టెంబర్ 20వ తేదీ నుండి 23 వరకు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ క్యాంపు నందు పొందగల సేవలు ఏవంటే... నూతనంగా ఆధార్ కార్డు నమోదు, 5-15 సంవత్సరాలు దాటిన బాల బాలికలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చును. ఆధార్ కార్డ్ ప్రింట్ కొరకు రూ. 30, ఇంటి చిరునామా మార్పు కొరకు రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేట్ కొరకు రూ.100 రుసుము చెల్లించాల్సి ఉంటుందని, మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2010 నుండి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకొని, తర్వాత ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి తమ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని, దీని కొరకు రూ.50 రుసుము చెల్లించవలెనని వారు తెలిపారు. నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని పౌరులు తమ ఆధార్ కార్డు చిరునామాలో పాత జిల్లాల పేర్లను తిరుపతి జిల్లాగా మార్చుకొనుటకు ఆధార్ ప్రాధికార సంస్థ ద్వారా అవకాశం ఉందన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా పరిశీలన : జేసీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి జిల్లాలో 'రీ వెరిఫికేషన్ ఆఫ్ ఎలెక్టోర్స్, ఫామ్ 6,7,8 డిస్పోజల్స్, హౌస్ టు హౌస్ సర్వే, డూప్లికేట్, , డెత్ ఎలెక్టోరల్స్ వంటివి పక్కాగా చేపడతున్నామని, నిర్దేశించిన సమయానికి పూర్తి చేయనున్నామని జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ వివరించారు. మంగళవారం ఉదయం 2024 ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో , జేసి లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జెసి, ఇఆర్ ఓ లు , అధికారులు హాజరయ్యారు. జెసి ఎస్ ఎస్ ఆర్ 2024 పై వివరిస్తూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో 17,54,334 ఓటర్లకు సంబంధించి డుప్లికేట్ ఓటర్స్ 4363, అడ్రస్ మార్పులు 33093, డెత్ ఓటర్లు 28,153 గా ఇంటింటి సర్వేలో గుర్తించి అందుకు సంబంధించి ఫారాలను సేకరించామని వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్ , నగరపాలక కమిషనర్ హరిత , ఆర్డీఓ లు కనకనరసా రెడ్డి, కిరణ్ కుమార్ , చంద్రముని , రామారావు , ఎస్.డి.సిలు శ్రీనివాసులు, కోదండరామి రెడ్డి , ఎన్నికల తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

జగన్ సింహం కాదు పిల్లి: వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సింహం కాదనీ, ఆయనో పిల్లి అంటూ ఎద్దేవా చేశారు జనసేన నియోజకవర్గ ఇంచార్జి వినుత. సీఎం జగన్ తిరుపతి పర్యటన సందర్భంగా సోమవారం వినుతను పోలీసులు గహ నిర్బంధం చేశారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ వైసీపీ కార్తకర్తలు జగన్ ను సింహంతో పోలుస్తుంటే నవ్వొస్తోందన్నారు. జనసైనికులను రోడ్లపై తిరగకుండా పోలీసులతో అడ్డుకుంటున్న జగన్ ఎలా సింహమవుతాడని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ అన్నా, జనసైనికుల అన్నా జగన్ కు భయమని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న జగన్కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

వినాయక సంబరాల్లో రికార్డ్ డ్యాన్సర్ల అరెస్ట్

ప్రజాశక్తి- పెళ్లకూరు

పెళ్లకూరు మండలంలోని మోదుగులపాలెం గ్రామం నందు వినాయక చవితి సందర్భంగా సోమవారం రాత్రి రికార్డ్ డాన్స్ నిర్వహించడంతో పోలీసు వారు పర్యవేక్షణలో భాగంగా సంఘటనా స్థలం చేరుకుని రికార్డ్ డాన్సర్స్ ను, కమిటీ నిర్వాహకులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామానికి విగ్రహాలు పెట్టేవారు, కమిటీగా ఏర్పడి పర్మిషన్ పొందాలని డీజే, రికార్డ్ డాన్స్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించరాదని అవగాహన కల్పించామని, అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించినందువల్ల చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, చట్ట విరుద్ధ మైన పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని ఆయన తెలియజేశారు.

భూమనకు రుణపడి ఉంటాం: హేమలత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలను ఉద్యోగులకు వచ్చేలా కషిచేసిన తిరుపతి శాసనసభ్యులు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని టీటీడీ పద్మావతి మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి. హేమలత స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హేమలత మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఉద్యోగులకు తప్పనిసరిగా ఇంటి స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో సీఎం సుముఖత చూపారన్నారు. టీటీడీ ఉద్యోగులు నేడు ఎంతో సంతోషంగా ఉన్నారని, తమ చిరకాల వాంఛ నెరవేర్చడంలో కషిచేసిన టిటిడిఈఓ ఏవి ధర్మారెడ్డి, జెఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మయ్యలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి అనురాధ, రుక్మిణి, రాజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

సీఎంకు గౌరవం లేదు: కిరణ్ రాయల్

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం):

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు సతీ సమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించే సాంప్రదాయంపై ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డికి గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జి కిరణ్ రాయల్ ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలుగా సీఎం జగన్మోహన్ రెడ్డికి తిరుమల శ్రీవారికి సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించాలని విజ్ఞప్తులు చేస్తున్నా ఆయన హిందూ సాంప్రదాయం పట్ల ఏమాత్రం గౌరవం లేనట్టుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఆలయంలో వేద పండితులు మంత్రోచ్చారణతో అక్షింతలు చల్లుతుంటే వెంటనే దులుపుకోవడం రాష్ట్ర ప్రజలు, శ్రీవారి భక్తులు గమనిస్తూనే ఉన్నారన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని టిటిడి ఉద్యోగుల పట్ల దురుసుగా వ్యవహరించారని, టీటీడీ అంటే ఆయన సొంత జాగీరుగా అనుకుని వ్యవహరించడం మంచిది కాదని హెచ్చరించారు. జనసేన పార్టీ అధినేత పై మంత్రి రోజా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తమ పవన్ కళ్యాణ్ అధినేత పట్ల దురుసైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. సీఎం ప్రారంభిస్తున్న శ్రీనివాస సేతు కార్యక్రమాన్ని తిలకించడానికి తిరుపతి నగర ప్రజలు అక్కడకు చేరుకుంటే అధికారులు అనుమతి ఇవ్వలేదని, అయినా శ్రీనివాస సేతును ఎన్నిసార్లు ప్రారంభిస్తారని, ప్రజలు దీనిపై నవ్వుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునికష్ణ, జనసేన పార్టీ నాయకులు హేమ కుమార్, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, గుట్టా నాగరాజు రాయల్, వంశి తదితరులు పాల్గొన్నారు.

30 వరకూ ఓపెన్ వర్సిటీ దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అధ్యయన కేంద్రంలో డిగ్రీ చేరదలచిన బి.ఎ, బీ.కాం, బీ.ఎస్సీ విద్యార్థినులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఫారములు పొందవచ్చును అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మహదేవమ్మ తెలిపారు. ఇంటర్మీడియట్ 2 సంవత్సరములు పాస్ అయినవారు, డిప్లమా 3 సంవత్సరములు పాసైన వారు, ఐ.టి.ఐ 2 సంవత్సరములు పాసైన వారు డిగ్రీలో నేరుగా చేరుటకు అర్హులు అన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 30-09-2023 వరకు గడువు పెంచడం జరిగిందని అన్నారు. మిగిలిన సమాచారం కొరకు ఈ కింది తెలుపబడిన మొబైల్ నెంబర్ ను సంప్రదించవలసినదిగా అధ్యయన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ కె.మహదేవమ్మ వివరించారు. ఇతర మరిన్ని వివరాలకు వసుంధర 7382 92 97 61 చరవాణి నంబర్ ను సంప్రదించాలని కోరారు.

సేంద్రియ సొరకాయలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి సహజ సిద్ధంగా పండించిన ఒక టన్ను 110 కిలోల సొరకాయలను తొట్టంబేడు మండలం పూడి గ్రామానికి చెందిన జలగం గుణశేఖర్ మంగళవారం విరాళంగా అందజే:ఇనేజ ముక్కంటి దర్శనార్థం వచ్చే భక్తుల ఆరోగ్యం దష్ట్యా తాము సహజ సిద్ధంగా పండించిన సొరకాయలను వితరణ చేసినట్లు దాతలు చెప్పారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, సతీష్ మాలిక్, ఛైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసల కుమారస్వామి, గరికిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్లకు సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నెల్లూరులో జరుగుతున్న జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్ పోటీల్లో పట్టణానికి చెందిన సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి క్లారిస్, మూడో తరగతి చదువుతున్న తన చెల్లెలు ఆరాధ్య లు తమ తమ విభాగాల్లో సత్తా చాటి ఛాంపియన్ షిప్ ట్రోఫీని గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు షెర్లీ, శిక్షకుడు ధనుష్ అభినందించి సత్కరించారు.

పట్టి వదలడమే 'ఆపరేషన్ చిరుత'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

లక్షితపై దాడిచేసిన చిరుత దొరికేవరకూ ఆపరేషన్ చిరుత కొనసాగుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి చెబుతున్నారు. కెమెరాలకు చిక్కిన చిరుతలను బోనుల్లో పట్టుకోవడం, కొన్నాళ్లు తిరుపతి జూపార్కుకు తరలించడం, ఆ తరువాత దూరంగా వదిలేయడం షరామామూలుగా జరుగుతోంది. శాశ్వత చర్యలపై ఏమాత్రం దృష్టి పెట్టారో 'శ్రీవారి'కే తెలియాలి. తాజాగా ఎస్వీయూ పరిసరాల్లోనూ చిరుత కనిపించి కలకలం రేపింది. అపుడపుడు చిరుతలు కనిపిస్తుంటేనైనా శాశ్వత చర్యలపై దృష్టి పెడతారేమో వేచి చూడాలి.

జూన్ 24 నుంచి ఇప్పటిదాకా ఐదు చిరుతలను బంధించింది. కౌశిక్ పై దాడి, ఆగస్టు 11న లక్షితపై దాడి చేసి చంపిన చిరుతను గుర్తించేందుకు ఆపరేషన్ చిరుత చేపట్టిన అటివిశాఖ నడక మార్గానికి దగ్గరగా సంచరించే చిరుతలను బోన్లు ఏర్పాటు చేసి బంధిస్తూనే ఉంది. కౌశిక్ ఘటన తరువాత పట్టుబడిన చిరుతను జూన్ 24 నే తిరుపతికి దగ్గరగానే చామల రేంజ్ అటవీ ప్రాంతంలో అటవీశాఖ వదిలిపెట్టింది. ఆ తరువాత పట్టుబడ్డ నాలుగు చిరుతల్లో రెండింటికి ఎస్వి జూ పార్క్ నుంచి విముక్తి కల్పించింది. లక్షితపై దాడి చేసిన చిరుతలు ఈ రెండూ కాదని నిర్ధారించుకున్నాకే ఈ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 11న నడక మార్గంలో లక్షితపై దాడి చేసిన చిరుతను గుర్తించేందుకు తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ టీం ప్రయత్నిస్తోంది. ఐసర్ సైంటిస్ట్ డాక్టర్ నందిని సేకరించిన నమూనాలు పరిశోధన తరువాత ఈ నెల 13 న నివేదిక వచ్చింది. రిపోర్ట్ ఆధారంగా బంధించిన

మూడింటిని సుదూరంగా తరలింపు ఎస్వీయూ పరిసరాల్లోనూ కలకలం

చిరుతలు మాన్ ఈటర్స్ కాదని గుర్తించడంతో అటవీశాఖ అధికారులు వాటిని వదిలి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

గత నెల 14న, 17న బంధించిన రెండు చిరుతల నమూనాలు, లక్షిత డెడ్ బాడీ వద్ద సేకరించిన నమూనాలతో పోల్చి లక్షితపై దాడి చేసిన చిరుతలు ఈ రెండూ కాదని తేల్చిన నివేదిక ఆధారంగా ఈ మేరకు నిర్ణయించారు. దీంతో తిరుపతి ఎస్ వి జూ నుంచి రెండు చిరుతలను తరలించారు. ఏపీ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అనుమతితో ఒక చిరుతను తిరుపతికి 350 కిలోమీటర్ల దూరంలో గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో అటవీశాఖ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకునివదిలి పెట్టింది. మరో చిరుతను విశాఖపట్నం ఇందిరా గాంధీ జూ పార్క్ కు తరలించింది. ఇంకా జూలో 4, 5 చిరుతలు ఉండగా వాటి నమూనా లకు సంబంధించి రిపోర్టులు వచ్చాక నిర్ణయం తీసుకోనున్నారు అటవీశాఖ అధికారులు. మరోవైపు ఇంకా తిరుమల నడకమార్గాలు, తిరుమల పరిసరాల్లో 5 చిరుతలు ఉన్నట్లు ట్రాప్ కెమెరా ఇమేజెస్ ద్వారా గుర్తించిన అటవీశాఖ క్లోజ్ మానిటరింగ్ చేస్తోంది. ఆదివారం తెల్లవారుజామున కూడా మొదటి ఘాట్ రోడ్డు, ఎస్వీ యూనివర్సిటీ పరిసరాల్లో చిరుత సంచారంపై పుకార్లు రావడంతో అటవీ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

జగన్‌మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే స్వాగతం

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆదివారం విమానాశ్రయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కండువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలి



ప్రజాశక్తి -గూడూరు రూరల్: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. గమ్మళ్లపాలెంలోని గూడూరు నియోజకవర్గం జనసేన కార్యాలయంలో ఓటరు నమోదు మంగళవారం ప్రారంభించారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ, కలిసి నెలకొల్పబోయే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. గూడూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఓటరు నమోదు చేసుకునేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి వంశీ, శంకర్ సాయి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో బుధవారం వినాయక చవితి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. విగ్రహాల వద్ద తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయకుడిని గ్రామ వీధులలో డప్పులు, మేళాలతో ఊరేగించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక ఎంబి రోడ్డులో వినాయక చవితి పురస్కరించుకొని స్థానిక యువకులు కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటమి భయంతో చంద్రబాబుపై తప్పుడు కేసు: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వైసిపి ప్రభుత్వం ఓటమి భయంతోనే చంద్రబాబుపై తప్పుడు కేసు బనాయించిందని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారు. మున్సిపాల్టీలోని మొదటి వార్డు మిట్టపల్లూరు లో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు భరిస్తున్నారని గ్యారంటీ ఇష్యూ ప్రజల మధ్య ఉన్న చంద్రబాబు ని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. జగన్ తన పంతం నెగ్గించుకోవడానికి ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్ఎస్‌యఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మణి రెడ్డి, పుత్తూరు పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, వార్డు ప్రధాన కార్యదర్శి చిరంజీవి, గ్రామ పెద్ద ఆర్ముగం రెడ్డి, నరసింహులు, కుప్పారెడ్డి, నాగరాజు, మహేష్, గోవిందస్వామి, లక్ష్మీపతి, నాగరాజు, రామచంద్రన్, ఈశ్వర్ రెడ్డి, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కోట : చంద్రబాబుపై కేసులు కక్షపూరిత మని, ఆ కేసుల నుండి బయటపడి తిరి పూర్వవైభవం సాధిస్తారని కోట మండల టిడిపి నాయకులు అభిప్రాయ పడ్డారు. చంద్రబాబుకు తాము అండగా వుంటామని సంఘీభావం తెలిపారు. పెద్ద సంఖ్యలో అభిమానులు చేసిన లేఖలను రాజమండ్రి జైలు అడ్రస్ కు పంపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్థానిక కార్యదర్శి తుపిలి. కృష్ణాప్రసాద్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి వాకా విజయభాస్కర్ రెడ్డి, మర్రి అనీల్, పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పాలన వచ్చినప్పటి నుంచి కక్ష పూరిత రాజకీయాలు ఎక్కువయ్యాయని కేంద్ర ప్రభుత్వ జోక్యం చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలంటూ ఏడవ రోజు నిరాహార దీక్షలో మహిళలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వెంకటగిరి పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్రం రామకృష్ణ ఆదేశాలతో మాజీ ముఖ్యమంత్రితో నేను అంటూ జరుగుతున్న రిలే నిరాహార దీక్ష లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ దీక్షలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె వి కె ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వెంగారావు, రవి, బాబు నాయుడు, మహిళా నాయకులు విజయలక్ష్మి పేరుట పాల్గొన్నారు.

గట్కా ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గట్కా ఛాంపియన్‌షిప్ పోటీల్లో రేణిగుంట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -రేణిగుంట: ఈనెల 16 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ గట్కా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కాకినాడలోని బాలుర బాలికలకు 2023సంవత్సరం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రేణిగుంట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఏడుగురు పాల్గొని బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఇందులో ఈ సౌమ్య, ఎం సంజన, ఎస్ స్వాతి, కె భారతి బంగారు పతకాలు సాధించారు. ఎం సుచిత్ర రజిత పతకం, ఉమామహేశ్వరి, మనీ మేఘన కాంస్య పతకాలను సాధించారు. ఈ గట్కా పోటీల్లో గెలుపొందిన బాలికలు ఢిల్లీలో అక్టోబర్లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుని విష్ణువర్ధనం , గట్కా ఏపీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేఖా రాణి మంగళవారం తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

'పోసాని నోరు అదుపులో పెట్టుకో..'

ప్రజాశక్తి - క్యాంపస్ : పోసాని కృష్ణ మురళి నేడు చంద్రబాబు, బ్రాహ్మణి గురించి ఏదేదో పిచ్చివాగుడు వాగుతున్నాడని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ పేర్కొన్నారు. ఆయనకు పిచ్చి పట్టిందని ఆయనకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. ఆయన సినిమాల్లోనే పిచ్చివాడి పాత్రలు లేదా కొకై రియల్ లైఫ్ లోను పిచ్చివాడిలా వాగుతున్నాడన్నారు. ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు.

విలువలతో కూడిన జీవితాన్ని అలవరుచుకోవాలి

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ విసి ఆచార్య డి భారతి

వివిధ రకాల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - క్యాంపస్ : తమ ప్రతిభను ప్రదర్శించడానికి విద్యార్థులకు ఇది మంచి తరుణమని, కాలేజీ వదలి వెళ్లాక కూడా ఇక్కడ నేర్చుకున్న విలువల్ని సేవా నిరతని కొనసాగించాలని, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ మైంటైన్ చేయాలని విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ కాలేజ్ యాన్యువల్ , స్పోర్ట్స్ డే ని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ విసి మాట్లాడుతూ కళాశాలలో నేర్చుకున్న విలువల్ని సేవా నిరతని విద్యార్థులు కొనసాగించాలని, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ మైంటైన్ చేయాలని విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అతిథిగా విచ్చేసిన వి.పి.ఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఒడిదుడుకులకు తలవంచక పాజిటివ్ యాటిట్యూడ్ కలిగి ఉండాలని, చేసే పని పైన ఏకాగ్రత చూపి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె, వర్సిటీలో ఉన్న పద్మావతి అమ్మవారి దేవాలయానికి 5 లక్షల రూపాయలను విరాళం అందజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీ మాట్లాడుతూ సమిష్టి కృషి ద్వారా వర్సిటీ ఉన్నత శిఖరాలకు చేసుకుందని, ఈ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు అందరూ వారి వ్యక్తిగత జీవితంలో కూడా సాధికారత సాధించి ఆనందకరమైన జీవితం గడిపాలని కోరారు. స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల ఆట పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ కాత్యాయని, డీన్లు ప్రొఫెసర్ సుజాత, ప్రొఫెసర్ అనూరాధ, ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగాభవాని, కల్చరల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శైలేశ్వరి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ సారా సరోజినీ, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే రికార్డులు పక్కాగా సిద్ధం చేయండి: తహశీల్దారు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో త్వరలో మరో రెండు గ్రామ రెవెన్యూలలో చేపట్టనున్న భూముల రీసర్వే కోసం భూములకు సంబంధించిన రికార్డులు పక్కాగా సిద్ధం చేయాలని తహశీల్దారు భార్గవి తెలిపారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో భూముల రీ సర్వే పై విఆర్ఓ లు, సచివాలయాల సర్వేయర్లతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే రైతులకు ఓ వరమని రైతులందరూ భూముల రీ సర్వేకు సహకరించాలన్నారు. భూముల రీసర్వే లో ఆన్ రిజిస్టర్ వంశపారపర్యం భూములను గుర్తించి రికార్డులలో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామని పెండింగ్ భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సాగులో ఉన్న వారి పేరుపై భూమికి పాస్ పుస్తకాలు వస్తాయని ఆన్ లైన్ లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్నదాతలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని న్యూ బాలాజీ నగర్‌లో లయన్స్ క్లబ్ , న్యూ బాలాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వ హించారు. రక్తదాన శిబిరంలో నారాయణ ఇంజనీరింగ్ కాలే జీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 50 యూనిట్ల రక్తాన్ని నోవా బ్లడ్ బ్యాంక్‌కు అందించారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరం వస్తుందని చాలామంది చిన్నపిల్లలు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారికి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి అవసరమని యువత ముందుకు వచ్చి రక్తదానం ఇవ్వడం చాలా అభినందనీ య మన్నారు. నోవా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ మోపూరు భాస్కర్ నాయుడు ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ అయినప్పటికీ వారి సేవలు మరువలేనివని రక్తదానంలో రాష్ట్ర గవర్నర్ దగ్గర అవార్డు తీసుకోవడమే కాకుండా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ తీసుకోవడం కూడా చాలా శుభ పరిణామం అని కొని యాడారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ సుగుణమ్మ కృషి ఎనలేనిదని ఆమె గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు గూడూరు పట్టణంలో అందించారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవిచంద్ర లైన్స్ క్లబ్ కార్యదర్శి కే. శివయ్య , జిల్లా చైర్మన్ బీ. సీనయ్య, జగదీష్ , చంద్ర కళ్యాణ సాయి, రాధాకృష్ణ , ట్రెజరర్ పి. వీరేంద్రనాథ్ , డాక్టర్ సుగుణమ్మ, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి, విద్యార్థినులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతి ,ల్యాబ్ అసిస్టెంట్ మాలతి, శివాజీ ఫౌండేషన్ , నోవా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ మోపూరు భాస్కర్ నాయుడు , న్యూ బాలాజీ నగర్ యువకులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతుల మార్పుపై సమావేశం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో వెంకటగిరి తహశీల్దార్ పద్మావతి సమావేశం నిర్వహించారు. మంగళవారం మండల కార్యాలయంలో వైసిపి, సిపిఐ, బిజెపి పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని వివిధ గ్రామ ప్రాంతాలలో రెండు కిలోమీటర్ల కు దూరంలో ఉన్న పోలింగ్ బూతుల వివరాలను గుర్తించి ఓటర్లకు దగ్గరగా ఏర్పాటును తెలుపుతూ ప్రస్తుతం పోలింగ్ బూత్ లో మార్పులు చేర్పులు చేయడానికి ఆయా పార్టీలతో సమావేశం నిర్వహించామని తహశీల్దారు తెలిపారు. వెంకటగిరి మండలం పరిధిలో ఏం డి కండ్రిగ, దా చెరువు, వెంకటగిరి, ఎంపీయుపి స్కూల్ లో ఉన్న పోలింగ్ బూత్‌లను అప్పర్ ప్రైమ్ స్కూల్లో ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనలు తెలుసుకొని వాటి ఆమోదం కోసం కలెక్టర్‌కి పంపుతామన్నారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ యువరాజా, వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, వైసిపి పట్టణ కన్వీనర్ గుమ్మల్లపు ఢిల్లీ బాబు, బిజెపి నాయకులు వెంకటరమణయ్య, దశయ్య, సిపిఐ నాయకులు డి శివకుమార్ పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్ : జవహర్ నవోదయ విద్యాలయలో 2024-2025 విద్యా సంవత్సరానికి 9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో 10 ఫిబ్రవరి 2024న ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.విశ్వ నాథరెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2023-2024 విద్యా సంవత్సరంలో ఏదైన ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినివిద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. మ్యాథమెటిక్స్, జనరల్ సైన్స్, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టులలో రెండున్నర గంటల సమయంలో రాత పరీక్ష నిర్వహిస్తారని, దరఖాస్తుల సమర్పించడానికి చివరి తేదీ 31 అక్టోబర్ 2023 అని తెలిపారు. మరిన్ని వివరాల కు 8688888802, 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి

మండల వైసిపి కన్వీనర్ విద్యానాథరెడ్డి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: వైసిపి బలోపేతానికి అభ్యున్నతికి కృషి చేస్తానని నాయకులను కార్యకర్తలను కలుపుకుపోయి రాబోవు ఎన్నికలలో వైసిపి గెలుపునకు కృషి చేస్తానని మండల వైసిపి కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కుటుంబంతో సమానమని కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్థలు వస్తూపోతూ ఉంటాయని, పార్టీలోనూ నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే సర్దుకు పోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని మనమంతా ముందుకు వెళ్లాలని తెలిపారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైఉందన్నారు. పార్టీ బాగుంటేనే మనమందరం బాగుంటామని పార్టీ అభ్యున్నతి కోసం నాయకులు సైనికులా పనిచేయాలన్నారు. పార్టీలో ఒక్కరికి కూడా అన్యాయం జరగనివ్వబోనని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం ఉంటుందని రాబోవు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. మండలంలో టిడిపిని అన్ని ఎన్నికల్లో ఓడించి భూస్థాపితం చేయాలన్నారు. రెండవసారి కూడా మండల కన్వీనర్ గా అధిష్టానం నియమించినందుకు సీఎం జగనన్నకు, డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు విద్యానాథరెడ్డి చేతులు మీదుగా కేక్ కట్ చేయించి శాలువలతో, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి మని నాయుడు, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, నాయకులు సుందర్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇమామ్ బాష, మునిరాజా, కారని హరిబాబు, నిరంజన్ రెడ్డి, హరిప్రసాద్, తులసి రామ్, వెంకటయ్య, ఎంపీటీసీ పుట్టయ్య , సర్పంచ్ వెంకటమ్మ, కృష్ణయ్య, గిరి రెడ్డి, మునిరత్నం నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డి తీరు నశించాలి: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ధోరణి నశించాలని టీడీపీ బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ మంగళవారం అన్నారు. నిండు పార్లమెంట్ సాక్షిగా శ్రీకాకుళం పార్లమెంట్ ఎంపీ రామ్మోహన్ నాయుడిని పరుషంగా మాట్లాడటం మిథున్ రెడ్డి అహంకార తీరుకు నిదర్శనమని మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసిపి, అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి బిసి, యస్సీ, యస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యాపారవేత్తలను, రాజకీయ నాయకులను, మేధావులను అంతమొందిస్తూ తన జాత్యహంకారానికి అడ్డు లేకుండా చేసుకుంటూ అరాచకంతో చెలరేగిపోతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి వర్గానికి చెందిన తోటి సభ్యుడైనా రామ్మోహన్ నాయుడిని అగ్రవర్ణ అహంకారంతో దుర్భాషలాడిన మిథున్ రెడ్డి బిసి వర్గాలకు, రామ్మోహన్ నాయుడికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మిన్నల్ రవి, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, వంశీకృష్ణ, గోపీ యాదవ్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు కోటకు రాక

ప్రజాశక్తి -కోట : కోట మండలం ఎన్ సీ ఆర్ నగర్ లో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జనతా క్లినిక్ లో నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి నుండి గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎమ్.జయరామ్ అందుబాటులో ఉంటారని పంత్రంగం వసంత్ కుమార్ తెలిపారు. కోట లోని జనతా క్లినిక్ యాజమాన్యం డాక్టర్ జగదీష్, డాక్టర్ ఉమేరా ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తారని గుండెకు సంబంధించిన వ్యాధులు ఎవరికైనా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. 9985408000 ఫోను నెంబర్‌కు చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

ఎంఎల్‌ఎకు సాయి ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని చిట్టేడు పంచాయతీకి చెందిన వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు మరెన్నో ఉన్నత పదవులు పొంది ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేస్తున్న సిడిపివో సంషాద్‌బేగం

పౌష్టికాహారం తల్లీబిడ్డకు శ్రేయస్కరం:సిడిపిఒ

ప్రజాశక్తి - బాలాయపల్లి : పౌష్టికాహారం తల్లి బిడ్డకు శ్రేయష్కరమని సిడిపిఒ సంషాద్ బేగం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంబలపూడిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీని తనిఖీ చేశారు. స్త్రీ సంక్షేమ శాఖ సూపరువైజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలులో భాగంగా బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఆ పాలల్లో పౌష్టికాహారం సమకూరి బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతారు అన్నారు. ప్రతి తల్లి శిశువు జన్మించినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. తల్లి పాలు విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపరువైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటమ్మ, అయా భారతి పాల్గొన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై హర్షం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రూపొందించిన బిల్లును ఆమోదించడం హర్షణీయమని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంను స్వాగతిస్తున్నామని నగరి నియోజకవర్గ జనసేన నాయకులు గోపి రాయల్ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోనే రాష్ట్రాల లోని మహిళలకు 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఆమోదం తెలపడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. చట్టసభలలో మహిళలకు సమాన హక్కు కోసం ఎన్నో తరాలుగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేసిన ఈ బిల్లుపై మహిళలకు న్యాయం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, కేంద్ర క్యాబినెట్ మంత్రులు, ఎంపీలు పార్లమెంట్లో, రాజ్యసభలో మహిళ బిల్లు 33 శాతం ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జి కృష్ణయ్య, శ్రీరామ్ గోపి., కే రమేష్ బాబు, ఆనందబాబు, బాలు, ఉదయ్ యాదవ్ పాల్గొన్నారు.

వైసీపీలోకి శివా యాదవ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు ముఖ్య అనుచరుడు, బీసీల్లో పట్టున్న నాయకుడు శివా యాదవ్ మంగళవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక మహేష్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో శివా యాదవ్ సుమారు 200 మంది కార్యకర్తలతో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన మెచ్చి టిడిపి నుంచి వైసీపీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీకాళహస్తి రూరల్ మండలం వైసీపీ ఇన్‌చార్జిగా వయ్యాల కృష్ణారెడ్డిని, ఏర్పేడు మండల వైసీపీ ఇన్‌ఛార్జిగా కునాటి రమణ యాదవ్ ను నియమిస్తూ ప్రకటించారు.

తిరుపతిలో మరో పది పోలింగ్ బూతులు

- ఓటర్ నమోదు అధికారి హరిత

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో కొత్తగా మరో పది పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తామని తిరుపతి ఓటరు నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నియోజకం ఓటర్ల జాబితాపై, పెరుగుతున్న పోలింగ్ బూతుల వివరాలపై గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామని, తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, 1400 ఓటర్లు దాటిన కేంద్రాల్లోని ఓటర్లు సమీప కేంద్రాలకు సర్దుబాటు చేయడంతో బాటు మరో కొత్తగా 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే పది కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమిషనర్ పూర్తిగా వివరించడంతో అందరూ ఆమోదం తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా సిద్ధం చేస్తున్నట్లు తెలుపుతూ, ఓటర్ల లిస్టులపై గాని ఎన్నికలు జరిగే కేంద్రాలపై ఎటువంటి ఆక్షేపణలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డి.టి.జీవన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీర్ బాటిల్‌తో వ్యక్తి పై దాడి

ప్రజాశక్తి -కోట : బీరు బాటిల్‌తో వ్యక్తిపైదాడికి పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు...కోట మండలం మద్దాలి గ్రామానికి చెందిన బుల్లు రాజా(32)ని కేశవరం, రామాపురం గ్రామానికి చెందిన యువకులు కొంతమంది బీర్ బాటిల్ తో దాడి చేశారని బాధితుడు తెలిపాడు. ఈ క్రమంలో రాజా బేల్దారి కూలిగా జీవనం సాగిస్తుంటాడని, సోమవారం వినాయక పండుగ నిమిత్తంలో విద్యానగర్ వచ్చి వేరే వాళ్ల వద్ద అప్పుగా 4,500 రూపాయలు తీసుకుని గ్రామానికి వెళుతూ మార్గ మధ్యలో వున్న సమయంలో కేశవరం, రామాపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అతని వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాలని అడగగా అతను నిరాకరించాడు. దీంతో అతనిపై బీరు బాటిల్ తో దాడి చేసి అక్కడ నుండి వెళ్లిపోయారని తెలిపారు. అనంతరం రక్తమడుగులో ఉన్న అతడిని స్థానికుల గుర్తించి వారి బంధువులకు సమాచారం ఇవ్వడంతో రాజాని కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బుల్లు రాజాపై దాడికి పాల్పడ్డవారిపై కేసు నమోదు చేసినట్లు కోట ఎస్ ఐ పుల్లారావు తెలిపారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు గేటు పుత్తూరులో తుడా నిధులు రూ .34 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ భవన నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల , క్రీడల శాఖ మంత్రి ఆర్.కె రోజా, ఆమె భర్త ఆర్.కె సెల్వామణి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు మంత్రి దంపతులను, సోదరులు రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. స్థానిక గోవిందమ్మ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేద మంత్రాలతో మంత్రి దంపతులను, సోదరులు రాంప్రసాద్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాల్టీ ఛైర్మన్ ఎం హరి, వైస్ ఛైర్మన్లు. డి శంకర్, డి జయప్రకాష్, కమిషనర్ కె ఎల్ ఎం ఎన్ రెడ్డి, డిఈలు, కౌన్సిలర్లు కేడి పవన్ కుమార్, ఏకాంబరం, నరసింహారావు, బోర్ డైరెక్టర్లు , సభ్యులు, ఆలయ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ఆటల పోటీలు

ప్రజాశక్తి -తిరుచానూరు: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మురళి అధ్యక్షతన బాల బాలికల అండర్ 17, 14 వయస్సు వారికి, త్రోబా ల్, యోగ, టెన్నికాయిట్, క్రీడల ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి పోటీలు, ఎంపికలు నిర్వహించామని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ పళని సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ఆటల వల్ల లీడర్‌షిప్ క్వాలిటీస్, యూనిటీ క్రమశిక్షణ అలవడు తుందని క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా పాఠశాలలో ఉంటారని , ఆటలు క్రీడలులో మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొ న్నారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఆకాం క్షించారు. ఈ పోటీలకు దాదాపు తిరుపతి రూరల్ మండలం లోని పాఠశాలల నుంచి 150 మంది పైగా బాలబాలికలు పాల్గొన్నారు. వారికి భోజన వసతి ఏర్పాట్లు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లీలా ప్రతాప్ ఏర్పాటు చేశారు. ఎంపికైన బాలబాలికలను పీడీలు మునిశేఖర్ రామకృష్ణ నాగమల్లేశ్వరి భారతి, కుమారి, సురేంద్రబాబు, సాంబశివరావు అభి నందించారు.



తుమ్మలగుంట బ్రహ్మోత్సవాలకు భద్రత కట్టుదిట్టం

- వాహన సేవ సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు
- చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుమల తరహాలో తుమ్మలగుంట క్షేత్రంలో జరుగుతున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భద్రతను కట్టుదిట్టం చేయాలని చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ సూచించారు. మంగళవారం రాత్రి ఆలయం వద్దకు వచ్చి భద్రతాపరమైన సూచనలు అందించారు. ఆలయం నుంచి స్వామి వారి వాహన సేవ ప్రారంభమవగానే ఆ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలను తప్పని సరిగా చేయాలన్నారు గ్రామస్తులతో దురుసుగా కాకుండా శాంతి యుతంగా మాట్లాడుతూ ప్రధాన ద్వారం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. భక్తుల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశం ఉన్నందున భద్రతా పరంగా ఎక్కడా లోపం లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే బ్రహ్మోత్సవాలు నిర్వహణపై అవగాహన కలిగిన సీఐ సురేంద్ర నాథరెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. గ్రామ శివార్లలో పోలీసు సిబ్బంది ఎక్కడా హడావుడి చేయకుండా హుందాగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో చర్చించి ఎక్కడెక్కడ భద్రతా చర్యలు తీసుకోవాలనే అంశంపై తెలుసుకున్నారు.